www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 14 ఫిబ్రవరి 2024



లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

నెల్లూరు : లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం పెంచలయ్య తెలిపారు. మంగళవారం నగరంలోని డిఎం అండ్‌హెచ్ఓ కార్యాల యంలో ఆయన అధ్యక్షతన పిసి అండ్ పిఎన్‌డిటి యాక్టు అమలుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదన్నారు. ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్దంగా ఎవరు వ్యవహరించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఈ యాక్టుపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం కలిగించాలన్నారు. మార్చి 8వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు తమ సహకారం అందజేయాలన్నారు. డాక్టర్లు ఇందిరా, కిరణ్, సర్దార్‌సుల్తానా, రవీంద్ర, సభ్యులు ఎ.రూప, కె.కుసుమకుమారి, కవితారెడ్డి, మనోజ్, సహన డిమో శ్రీనివాసరావు , బి.నరసింహారావు ఉన్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ

'ఆనం'కు వైసిపి జిల్లా అధ్యక్ష పదవి..?

- 'ఆదాల' నెల్లూరుకు రాక ..
- వేమిరెడ్డితో 'చెవిరెడ్డి' భేటి
- పార్టీ మార్పునకే నిర్ణయం

నెల్లూరు రాజకీయాల్లో ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. వైసిపి నేతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డిలు పార్టీ మారుతారనే ప్రచారం సాగింది. హైదరాబాద్ కేంద్రంగా రెండు రోజులుగా హడావుడి సాగుతోంది. టిడిపి నేతలు ఇప్పటికే హైదరాబాద్‌లోనే ఉన్నారు. వేమిరెడ్డి, మాగుంటను పార్టీలో చేర్చుకోడానికి చంద్రబాబునాయుడు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆదాల విషయం మళ్లీ చూద్దామని చెప్పడంతో ఆయన నెల్లూరు వెనుతిరిగారని సమాచారం. తాను నెల్లూరు రూరల్ నుంచే పోటీ చేస్తానని తమ అనుచరులవద్ద చెబుతున్నట్లు తెలిసింది. నేడు మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది. సోమవారం సిఎంతో భేటీ అయిన నేపథ్యంలో ఆనం విజయకుమార్‌రెడ్డిని పార్టీ జిల్లా అధ్యక్షుడుగా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రాజకీయాల్లో ఇంకా కొలిక్కిరాలేదు. ఎవరు ఏ పార్టీలో ఉంటారనే విషయంపై మల్లగుల్లాలు పడుతున్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డిపై అలకతో పార్టీ మారడానికి సిద్ధమైన విషయం తెలిసిందే. కొద్దిరోజులుగా పార్టీకి, నేతలకు, కార్యకర్తలకు దూరంగా ఉన్నారు. హైదరాబాద్ కేంద్రంగా రెండు రోజుల నుంచి హడావుడి నడుస్తోంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి టిడిపిలోకి వస్తున్నారని ప్రచారం సాగుతోంది. మంగళవారం రాత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు చేరుకున్నారు. టిడిపి నేతలతో ఆయన పెట్టిన షరతులు కుదరలేని తెలుస్తోంది. తన అల్లుడు కిరణ్‌రెడ్డికి కోవూరు టికెట్ డిమాండ్ చేశారని ప్రచారం సాగుతోంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఈ ప్రతిపాదనలను మళ్లీ చూద్దామని చెప్పడంతో వెనుతిరిగినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోనే ఉంటే రాజకీయ విమర్శలు వస్తున్నాయని, తాను వైసిపిలోనే కొనసాగుతానని, నెల్లూరు రూరల్ నుంచే పోటీ చేస్తానని ఆయన తన అనుచరుల వద్ద చెప్పినట్లు సమాచారం. హైదరాబాద్‌లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసానికి వెళ్లి జిల్లా పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కలిసి మాట్లాడినట్లు తెలుస్తోంది. పార్టీలో కొనసాగాలని చెప్పగా అందుకు వేమిరెడ్డి తిరస్కరించినట్లు తెలిసింది. మాగుంట, వేమిరెడ్డి పార్టీ మారడం దాదాపు ఖరారు అయిది. ఆదాల ప్రబాకర్‌రెడ్డి మాత్రం వెనుతిరిగినట్లు సమాచారం. నేడు ఆయన మీడియాతో మాట్లాడే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. వైసిపి ఎంపి అభ్యర్థిగా కొందరి పేర్లు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అల్లూరు ప్రాంతానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దేవిరెడ్డి సుధాకర్ పేరు ముందుకొస్తుంది. ఆయన పోటీకి సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. వైసిపి పెద్దలు ఆయనను ఒప్పిస్తారని ఆపార్టీ నేతలంటున్నారు. లేదంటే చెన్నయ్ నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలను రంగంలో దింపే అవకాశాలున్నాయి..

సోమవారం సిఎంని కలిసిన ఆనం విజయకుమార్‌రెడ్డి

'ఆనం'కు జిల్లా పార్టీ పగ్గాలు..!

వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి పార్టీకి దూరం కావడంతో ఆ స్థానంలో గట్టి వ్యక్తి కోసం అన్వేషిస్తున్న ముఖ్యమంత్రి డిసిసిబి మాజీ ఛైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి పేరు ముందుకొచ్చినట్లు తెలిసింది. సోమవారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఆయన భేటి అయిన విషయం తెలిసిందే. వేమిరెడ్డి పార్టీకి రాజీనామా చేసిన వెంటనే ఆయన పేరును ప్రకటిస్తారని సమాచారం. నెల్లూరు నగరంలో అభ్యర్థి ఖలీల్ కు పార్టీలోని కొందరి వ్యక్తుల సహకారం లేకపోవడంతో ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి నగరం బాధ్యతలు అప్పగించి, ఆయనతోపాటు కలిసి తిరిగి, పార్టీలో నూతనోత్సాహం తీసుకురావాలని, పార్టీకి ఏ అవసరం వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు తెలిసింది.

జెడ్‌పి బడ్జెట్ రూ.374 కోట్లతో ఆమోదం..!

చివరి సమావేశం చప్పగా..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశంలో 2024- 25 సంవత్సరాలకు సంబంధించి 374కోట్ల రూపాయలతో జిల్లా బడ్జెట్ ఆమోదించారు. మంగళవారం స్థానిక జెడ్‌పి మీటింగ్ హాల్లో జరిగిన సర్వసభ్యసమావేశంలో ఏకగ్రీవ ఆమోదం జరిగింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరిషత్ చైర్ పర్సన్ ప్రవేశపెట్టిన అంచనాల బడ్జెట్ ను సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ 2023-24 సంవత్సర సవరణ బడ్జెట్ 2024-25 సంవత్సరపు అంచనాల బడ్జెట్ ను ఈ సమావేశంలో సభ్యులు ఆమోదించారు. 2022-2023 సంవత్సరం నికరములు రూ. 157 కోట్ల 89లక్షల 5వేల 479 రూపాయలు. దానిలో రూ.161కోట్ల 5లక్షల 2వేల109 రూపాయలుగా ఖర్చుచేశారన్నారు. 2023-2024 సంవత్సరం బడ్జెట్ అంచనాలు రూ.366కోట్ల 89లక్షల 65 వేల440 రూపాయల వ్యయం రూ.326 కోట్ల 36లక్షల91వేల300 రూపాయలుగా అయిందన్నారు. 2023-2024 సవరణ అంచనాలు రూ.348కోట్ల 20లక్షల 48వేల30 రూపాయలు. వ్యయం రూ. 281కోట్ల 25 లక్షల70వేల200రూపాయలు ఉన్నాయి..2024-2025 బడ్జెట్ అంచనాలు రూ.374కోట్ల43లక్షల 4వేల480 రూపాయలు .వ్యయంరూ 297కోట్ల రూపాయల 41లక్షల48వేల290 రూపాయలతో ఆమోదించారన్నారు. జిల్లా పరిషత్ సమావేశ ఆమోదించిన బడ్జెట్ ను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జిల్లా మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి నిధులు సాధించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జెడ్‌పి సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెడుతోన్న చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

జిల్లాలో సాగునీటి అవసరాల కోసం సోమశిల హై లెవెల్ కెనాల్ నిర్మాణం పూర్తి చేయడానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లాలో వెనుకబడి ప్రాంతాలైన ఉదయగిరి ఆత్మకూరు ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవలే ఉదయగిరి ప్రాంతంలో కోటి 20లక్ష రూపాయలతో ఎనిమిది తాగునీటి ఆర్వో ప్లాంట్లను మంజూరు చేశామని చెప్పారు. జిల్లాలోవికలాంగులకు అవసరమైన మూడు చక్రాల వాహనాలు జిల్లా పరిషత్ నుండి మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసిన వాటికి బిల్లులు చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సిఇఓను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓకన్నమ నాయుడు, డిప్యూటీ సిఇఓ చిరంజీవి, జెడ్‌పిటిసిలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉండటం ఈ తరం విద్యార్థులకు ఒక వరం అని వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం నగరంలోని దర్గామిట్ట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన ఇన్‌స్పైర్ మనాక్ 2022-2023 శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు కూడా ప్రపంచంతో పోటీపడేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను మెరుగు పరుచుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాస్థాయి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా జిల్లా కీర్తిప్రతిష్టలను చాటారని మంత్రి పిలుపునిచ్చారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రపంచంలో పోటీపడేలా అత్యాధునిక మౌలిక వసతులను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మేయర్ స్రవంతి, జడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ తెలిపారు. విద్యార్థులకు ప్రయోగాలకు ముందుగా రూ.10వేలు అందించి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనల పట్ల వారికి ఆసక్తి పెంచి, వారిలోని ప్రతిభాపాటవాలను వెలికితీయడమే లక్ష్యంగా ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తొలుత జిల్లా విద్యాశాఖాధికారి రామారావు మాట్లాడుతూ జిల్లాలో 154 ప్రాజెక్టులను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలను మంత్రి వీక్షించి, వాటి వివరాలు, ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. భారతరత్న స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసిన మంత్రి, ప్రజాప్రతినిధులు పుష్పాంజలి ఘటింతచారు. అబ్జర్వర్ రహీష్,జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు, సమగ్ర శిక్ష ఏపిసి ఉషారాణి, డిప్యూటీ డిఇఓలు లక్ష్మీ ప్రసన్న, రఘురాం, శ్రీనివాసులు, హెచ్‌ఎం పి.వి.కష్ణారెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ఆకట్టుకున్న కళాజాత ప్రదర్శన

ప్రజాశక్తి-కందుకూరు : విద్యార్థులలో శాస్త్రీయ దక్పధాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంచడానికి ఉద్దేశించిన కళాజాత ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన సైన్సు కళాజాత తమ ప్రదర్శనను కందుకూరు బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రదర్శించింది. జాతా కన్వీనర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో అశాస్త్రీయ ధోరణులు పెరిగిపోతున్నాయని, పర్యావరణ కాలుష్యం అధికమౌ తున్నదని, సాంకేతిక విజ్ఞానం యువతను పెడదోవ పట్టిస్తున్నదని వీటికి వ్యతిరేకంగా జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందన్నారు. రాష్ట్ర నాయకులు త్రిమూర్తులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి కష్ణ కుమార్, విద్యా విభాగ కన్వీనర్ జి.వి.మాల్యాద్రి, పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు విప్ర నారాయణ,మహల్యారావు,జన విజ్ఞాన వేదిక నాయకులు శరత్, చిత్తారు వెంకటేశ్వర్లు,నర్సింగరావు ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-ఉలవపాడు :ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామ నివాసి సుదర్శి వెంకటేశ్వర్లు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సకు సంబంధించి రు.10,00,000ను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంఎల్‌సి తూమాటి మాధవరావు సిఫార్సు చేసి మంజూరు చేయించారు. లబ్ధిదారుడు చికిత్స నిమిత్తం ప్రస్తుతం తిరుపతిలో ఉన్నందున మంగళవారం ఎంఎల్‌సి తూమాటి మాధవరావు తరపున వారి మాజీ పిఎ లబ్ధిదారుని బంధువైన సుదర్శి విజయ్ భాస్కర్ సదరు చెక్కును తిరుపతిలో అందజేశారు. ఈ విషయమై, లబ్ధిదారుడు ఎంఎల్‌సి తూమాటి మాధవరావుకు కతజ్ఞతలు తెలిపారు.

ఎంఎల్‌ఎ 'మానుగుంట' ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణ పరిధిలోని జగనన్న సచివాలయ గహ సారథులు మతికి చలించిన ఎంఎల్ఎ మానుగుంట మహీధరరెడ్డి మతులైన గహ సారథులు కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. శ్రీనగర్ కాలనీ సచివాలయం గహ సారథి పారాబత్తిన మాధవరావు, శ్రీరామ కాలనీ సచివాలయం గహ సారథి కలిశెట్టి బాలకోటయ్య, కేసరి గుంట కాలనీ సచివాలయం గహ సారథి పొట్లూరి నాగభూషణం, సంతోష నగర్ సచివాలయం గహ సారథి షేక్ అమీర్ బాషా కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.ప 75 వేల చొప్పున గహ సారథులు కుటుంబాలను సందర్శించి జె సి యస్ ద్వారా పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం తెలిపారు. జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ ,వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు సూరం.వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, సచివాలయం కన్వీనర్లు పిడికిటి శంకర్, షేక్ బాబ్ జాన్, దేవరకొండ ఆదిలక్ష్మి, షేక్ షాహుల్ హమీద్, తలారి ప్రసన్న కుమారి, పార్టీ నాయకులు షేక్ నాసిర్, షేక్ నయీమ్, సతీష్ కుమార్ ఉన్నారు.

ఘనంగా పొంగళ్లు

ప్రజాశక్తి -పొదలకూరు : పట్టణంలోని పోలేరమ్మ ఆలయం వద్ద పొదలకూరు మేజర్ పంచాయతీ పరిధిలోని చిట్టే పల్లి గ్రామస్తులు మంగళవారం పొంగళ్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు నాయకులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, కె. వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, జి పిఎఫ్,ఎపి జిఎల్ ఐ డబ్బులు వెంటనే విడుదల చేయాలని జెఎసి చైర్మన్ ఎం.పెంచలరావు డిమాండ్ చేశారు. మంగళ వారం ఎన్‌జిఓ భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) జిల్లా కార్యవర్గ సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి వర్గ ఉప సంఘం జరిపిన చర్చలు సానుకూలంగా లేవన్నారు. ముందుగా రాష్ట్ర జె ఏ సీ అనుకున్న ప్రకారం జిల్లాలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకారం నేటి నుంచి ఉద్యమ బాటపడుతున్నట్లు తెలిపారు. ఉద్యమంలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవు తారన్నారు. 15,16 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి బోజన విరామ సమయంలో నిరసన తెలుపుతారన్నారు. 17న తాలుకా జిల్లా ప్రధాన కార్య స్థానాల్లో ర్యాలీలు, ధర్నాలు ఉంటాయన్నారు. 20న కలెక్టర్ ఎదుట ధర్నా ఉంటుందన్నారు. 27న అన్ని రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొంటారన్నారు.

మాట్లాడుతున్న పెంచలరావు

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో

'కృష్ణ చైతన్య' విద్యార్థుల హవా

విజయకేతనం చూపుతున్న కృష్ణ చైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ :జె.ఇ.ఇ (మెయిన్స్) - 2024 పరీక్షా ఫలితాలలో కష్ణచైతన్య కళాశాలకు చెందిన ఐన్ స్టీన్ క్యాంపస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచారు. మంచి పర్సంటైల్ సాధించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని కష్ణ చైతన్య జూనియర్ కళాశాల ఎసి క్యాంపస్‌లో విద్యార్థులు, అధ్యాపకులు సంబరాలు జరుపుకున్నారు. ఐన్ స్టీన్ క్యాంపస్ నుంచి జె హర్షవర్ధన్ జాతీయ స్థాయిలో 99.82 పర్సంటైల్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రతాపనాయుడు జాతీయ స్థాయిలో 99.42 పర్సంటైల్ సాధించారు. సూర్యప్రకాష్ 97.41 పర్సంటైలు,, జ్యోతిర్మయి జాతీయస్థాయిలో 97.06 పర్సంటైల్ పొందారు. ఒకే క్యాంపస్ నుంచి 95 పర్సంటైల్ పైగా 11 మంది విద్యార్థులు సాధించారు. 90 పర్సంటైల్ పైన 21 మంది నిలిచారు. కష్ణచైతన్య ఐఐటి మెడికల్ అకాడమి నుంచి అద్భుత ఫలితాలు సాధించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ ఆర్‌వి క్రిష్ణారెడ్డి, డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి పుష్ప గుచ్చాలు అందజేసి అభి నందనలు తెలిపారు. మితా యిలు పంచారు. . జూనియర్ కళాశాల డీన్ శిరీష్ బాబు, అకడమిక్ డీన్ రాంగోపాల్ రెడ్డి, అడ్మిన్ డీన్ రమేష్, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

'విశ్వసాయి' విజయకేతనం

నెల్లూరు సిటీ :జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో విశ్వసాయి జూనియర్ కళాశాలకు చెందిన 96 మందికి పైగా విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ పర్సంటైల్ సాధించారు. వీరిలో ఎం .దివ్యశ్రీ జాతీయ స్థాయిలో 97.98 పర్సంటేజ్ సి.హెచ్ .యశ్వంత్ జాతీయ స్థాయిలో 97.52 పర్సంటేజ్ సాధించారు. 14 మంది విద్యార్థులు 90 కంటే ఎక్కువ పర్సంటేజ్ తో 47 మంది విద్యార్థులు 80 పర్సంటేజ్ కంటే ఎక్కువ పర్సంటైల్‌తో ప్రతిభ కనబరిచారు విద్యార్థుల నిరంతర కృషి అధ్యాపకుల పర్యవేక్షణ ఈ విజయాలకు కారణమని విశాల్ సాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. తాము అవలంబిస్తున్న స్ట్రెస్ ఫ్రీ ఎడ్యుకేషన్ ఫైవ్ స్టెప్ ప్రోగ్రాం ద్వారా ఎం పి సి లో మంచి ఫలితాలు సాధిస్తున్నామని విశ్వ సాయి విద్యాసంస్థల వైస్ చైర్మన్ కష్ణమోహన్ తెలిపారు.

సత్తాచాటిన 'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు : జెయిఇ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాల్లో కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐ.ఐ.టి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. మాథ్స్‌లో డిస్ట్రిక్ట్ టాప్ మార్క్స్ సాధించిన విద్యార్థులు నజీర్ బాషా (99.43) శ్యామ్ సిద్విలాస్ (97.44) మాథ్స్‌లో 90 మార్క్స్ పైన 18 మంది విద్యార్థులు సాధిం చారు. అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు. ఎ శ్యామ్ శిద్విలాస్(93.28), ఎస్‌కె నజీర్ బాషా(91.23) యు బ్రహ్మతేజ (85.75)ఎస్‌కె ఆఫ్రిన్(84.12)యంవి నేష్మశ్రీ (83.36)కె ఏంజెలినా చార్లెస్ (80.20)ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించిన బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్స్ వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్,ఇర్ఫాన్ ఉన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

'ఒవెల్' విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు సిటీ అన్నమయ్య సర్కిల్ వద్ద నున్న ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జెయిఇ మెయిన్స్ పరీక్షల్లో అసాధారణ ఫలితాలను సాధించారు. ఎస్. వి. సంతోష్ కుమార్ యాదవ్ 99.838, ఎవి నికిత్ బాబు 99.746 ,ఆర్ .రాకేష్ కుమార్ 99.465, కె .అర్పిత సాజిత్ 99.436 , పి .గీతేశ్వర్,98.937 పి.అఖిల్ 98.54 సి.హెచ్. వీర సాత్విక్ 98.43 ఎస్. కే.రిహాన్ 98.01 పర్సంటైల్ సాధించారు. ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్, ఓవెల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగ శెట్టి వేణు విద్యార్థులను సత్కరించారు వారు మాట్లాడుతూ జాతీయస్థాయి మెయిన్స్ ఫలితాలలో ఓవెల్ జూనియర్ కళాశాల సరికొత్త రికార్డు నెలకొల్పిందని హర్షం వ్యక్తం చేశారు 18 మంది విద్యార్థులు 91 పర్సంటైల్స్‌కు పైగా ఫలితాలను సాధించడంతో పాటు 50 మందికి పైగా విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారన్నారు. ఓవెల్ విద్యాసంస్థల సి.ఇ.ఓ. శ్రీమతి రంగిశెట్టి ప్రమీల, జి.ఎం .మహదేవం, ,ఇ.డి.బాలు, జడిఎం వాహెబ్, ఎం.జీ.ఎం. గంగాధం, వైస్ ప్రిన్సిపాల్ కష్ణ కుమార్ పాల్గొన్నారు.

'సాయి సిద్ధార్థ' హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :రైతు కుటుంబంలో జన్మించిన ఘట్టమనేని మోహిత సాయి జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచింది. 95.50 పర్సంటైల్ సాధించింది. మండలంలోని కొండసముద్రానికి చెందిన ఘట్టమనేని అశోక్, స్వప్నల కుమార్తె పోకూరు సాయి సిద్ధార్థ హైస్కూల్లో పదవ తరగతి, ఫౌండేషన్ విద్య నభ్యసించారు. ఇంటర్ ఒంగోలు లోని ప్రతిభ కాలేజీలో చదువుతోంది. సాయి సిద్ధార్థ హైస్కూలు నిర్వహకులు తాటికొండ మాధవరావు జెఇఇ మెయిన్స్ ప్రతిభ చూపిన మోహిత సాయికు అభినందనలు తెలిపారు.

నేడు టిడ్కో ఇళ్లు పంపిణీ

హాజరుకానున్న మంత్రులు కాకాణి, ఆదిమూలం

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలో నిర్మించిన టిడ్కో గహాలను నేడు ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నగరంలో వెంకటేశ్వరపురం, అల్లీపురం, కల్లూరుపల్లి, కొండ్లపూడి, ఇరుకళల పరమేశ్వరి ఆలయం, అక్కచెరువుపాడు ప్రాంతాల్లో నిర్మించిన మొదటి, రెండు విడతల ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించనున్నారు. 300 చదరపు అడుగుల గల ఇళ్లు 15120, 365 చదరపు అడుగుల ఇళ్లు 432 మొత్తం 15552 ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధిశాఖ మంత్రి ఆదిమూలం సురేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు.

అపోలో వైద్యశాలకు

జాతీయ స్థాయి అవార్డు

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ కు జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టరు శ్రీరాం సతీష్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని అపోలో వైద్యశాల సమావేశ మందిరంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకూ ఏ హాస్పిటల్ అందుకోని జాతీయ స్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డును సొంతం చేసు కుందన్నారు. దేశ వైద్య రంగంలో అత్యుత్తమైన సేవలను అందించే హాస్పిటల్స్ ను గుర్తించి అవార్డులు అందజేసే మెడికల్ అలర్ట్స్ సంస్థ ఈ అవార్డును అందజేసిందన్నారు. ముంబై కేంద్రంగా సేవలను అందించే మెడికల్ అలర్ట్స్ సంస్థ ప్రతీ ఏడాది జాతీయ స్థాయిలో అత్యుత్తమ వైద్య సేవలను అందించే హాస్పిటల్స్ ను గుర్తించి వివిధ విభాగాల్లో అవార్డులను అందజేస్తుం దన్నారు. న్యూ ఇండియా అష్యూరెన్స, హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ఈ అవార్డులను స్పాన్సర్ చేస్తుందన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు, విజయవంతమైన శస్త్ర చికిత్సల సంఖ్య, సాంకేతిక పరంగా రోగుల యొక్క సంతప్తి ఆధారంగా చేసుకొని ఈ అవార్డుకు ఎంపిక ఉంటుందన్నారు. ఆ క్రమంలో నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ జాతీయ స్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డుకు ఎంపికైందన్నారు. ఈ అవార్డును ఈనెల 2న ముంబైలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో అందుకున్నామన్నారు. యూనిట్ హెడ్ బాలరాజు మాట్లాడుతూ నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ కు జాతీయ స్థాయి అవార్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఈ ఘనత ఇప్పటి వరకూ ఎవ్వరికీ దక్కలేదని ఒక్క అపోలో హాస్పిటల్‌కు మాత్రమే దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు రావడానికి కారణమైన వైద్యులు, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న దృశ్యం

బిఎల్‌ఓలకు అవగాహన

ఉలవపాడు :మండల కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ కె రవిబాబు ఆధ్వర్యంలో బిఎల్‌ఒలు సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బి ఎల్‌ఒలు ఓటరు జాబితాను పరిశీలన చేయాలన్నారు. డబల్ ఓట్లు ఉన్నవారు, శాశ్వతంగా గ్రామంలో లేనివారు, ఉంటే గుర్తించి ఫారం ఏడును, ఓటు లేను లేని కొత్తవారికి గుర్తించి ఫారం 6 ను అంద జేయాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య, సీనియర్ అసిస్టెంట్ రాము కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

సిఎం జగన్‌కు లబ్ధిదారులే క్యాంపెయినర్లు

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య

గిరిజనులను పట్టించుకోని సిఎం జగన్

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గిరిజనులను ఉద్ధరించిందేమీ లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య విమర్శించారు. మంగళవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలతో కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లయ్య మాట్లాడుతూ నాలుగున్నర యేళ్లుగా ఈ రాష్ట్రం దుర్మార్గుల పాలైందని, ప్రతిఒక్కరూ తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఒక్క అవకాశం అనే జగన్‌మోహన్ రెడ్డి అభ్యర్థనను నమ్మి ప్రజలు ఓటు వేసి మోసపోయారన్నారు. జాబ్ క్యాలండర్ లేక నిరుద్యోగులు అర్థాకలితో ఆలమటించే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో 35లక్షల మంది గిరిజనులు ఉంటే వారికి సంబంధించిన 16 సంక్షేమ పథకాలు రద్దు చేసి, గిరిజనుల కడుపు కొట్టి, జగన్ రెడ్డి గిరిజనులకు ద్రోహం చేశాడన్నారు. రాష్ట్రంలోని గిరిజనులు మొత్తం ఏకమై ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, నాయకులు గుండ్లపల్లి మురళి, శివ, అంబటి కిషోర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కండువాలు కప్పుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని తుమ్మలపెంట పంచాయతీ కొత్తసత్రం గ్రామంలో టిడిపికి చెందిన ట్రైలర్ బాబు, హరిబాబు శ్రీనుతోపాటు మరో 50 మంది మత్స్యకార కుటుంబాలు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎంఎల్ఎ వారికి భరోసా కల్పించారు. దాంతో మత్స్యకారులు వైసిపి బలోపేతానికి తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు, ఎఎంసి చైర్మన్ సన్నీబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, మహేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నేత పొన్నగంటి మాల్యాద్రి

టిడిపిలోనే కొనసాగుతా..

ప్రజాశక్తి-కావలి రూరల్

గతంలో బీద మస్తాన్ రావుతో టిడిపిలో కలిసి పనిచేసిన సంబంధాలతోనే బీదమస్తాన్ రావు తనను పిలిచిన వెంటనే గౌరవంతో ఆయన్ను కలిసేందుకు ఆయన ఇంటికి వెళితే వైసిపి కండువా బలవంతంగా కప్పారనికొత్తపల్లి గ్రామం మాజీ టిడిపి అధ్యక్షులు పొన్నగంటి మాల్యాద్రి తెలిపారు. అంతేగానీ సోషల్ మీడియాలో తాను పార్టీ మారి వైసిపిలో చేరినట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నిజం కాదని తేల్చి చెప్పారు. తాను పార్టీ మారలేదని, తన ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిపి కావలి నియోజకవర్గం అధ్యక్షులు పొన్నగంటి రాజా, ఐటిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు మార్కండేయులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పెన్‌కాక్ క్రీడలో ప్రతిభను కనబరిచిన క్రీడాకారుడు సాయికిరణ్‌కు బిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. ఆత్మకూరు పట్టణం ఎసిఎస్ఆర్ కాలనీకి చెందిన సాయి కిరణ్ గత నాలుగు సంవత్సరాలుగా మాస్టర్ లార్డ్స్‌లోని ఒక భాగమైన పెన్‌కాక్ క్రీడను ఆడుతూ జాతీయస్థాయిలో ఒక కాంస్య పథకం, దక్షిణ భారత స్థాయిలో నాలుగు బంగారు పతకాలు ఒక వెండి సాధించారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో పాల్గొనడానికి అవకాశం వచ్చింది. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడం వల్ల ఈ విషయాన్ని ఆత్మకూరు పట్టణానికి చెందిన ఉమ్మడి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మహమ్మద్ సాదిక్ హుస్సేన్ దృష్టికి తీసుకువెళ్లాడు. ఆయన వెంటనే స్పందించి ఆత్మకూరు పట్టణానికి చెందిన డాక్టర్ బిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి తారకనాథ్‌రెడ్డి దృష్టికి తెలపడంతో క్రీడాకారుడు సాయికిరణ్‌కు పూర్తి సహకారం అందిస్తానన్నారు. మంగళవారం క్రీడాకారుడు సాయి కిరణ్‌కు అవసరమైన నగదును ఉమ్మడి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సాదిక్ హుస్సేన్ చేతుల మీదుగా అందజేశారు. తనకు సహాయం చేసిన బొమ్మిరెడ్డి తారకనాథ్‌రెడ్డికి సాయికిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రంలో ప్రజలందరికీ కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకునేందుకు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులే స్టార్ క్యాంపెయినర్లుగా మారి జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్రలో మంగళవారం మండల కేంద్రమైన మర్రిపాడులో నిర్వహించారు. విజయీభవ యాత్రలో భాగంగా విక్రమ్‌రెడ్డికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీస్థాయిలో బైక్ ర్యాలీ మర్రిపాడు మండల కేంద్రంలో నిర్వహించారు. నాయకులు అక్కడి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన ఎంఎల్ఎ మేకపాటి విజయీభవ యాత్ర మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మర్రిపాడులో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి రూ. 35లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.20.80 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం, రూ.17.67లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న వెల్‌నెస్ హెల్త్ క్లినిక్‌తో నిర్మించిన మిల్కింగ్ చిల్లింగ్ సెంటర్ నిర్మాణాలు పూర్తి కావడంతో ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం విజయీభవయాత్రలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో జనం గుండెల్లో జగనన్న గూడు కట్టుకున్నారని, ఆయన్ను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోనే అన్ని పార్టీలు జతకట్టున్నాయని, కుట్రలు, కుతంత్రాలు, ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని, అలాంటి వారి మాటలను నమ్మొద్దన్నారు. 175స్థానాల్లోనూ వైసిపి జెండాను రెపరెపలాడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం జగనన్న 124సార్లు బటన్ నొక్కారని, జగనన్న కోసం వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని ప్రజలను కోరుతున్నామన్నారు. మర్రిపాడు పంచాయతీకి ఇప్పటి వరకు గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40లక్షలు అభివృద్ధి పనుల కింద అందజేసినట్లు వివరించారు. నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా రూ.15.68కోట్లను అందజేశారని, వీటిలో నేరుగా లబ్ధిదారుల ఖాతాకు రూ.11.27కోట్లు, నాన్ డిబిటి ద్వారా రూ.4.38కోట్లు అందజేశామన్నారు. మర్రిపాడుకు వైఎస్ఆర్ జలకళ పథకం ద్వారా ఇప్పటి వరకు 26 బోర్లకు రూ.10లక్షలు అందజేసినట్లు, ఎన్ఆర్‌జిఎస్ ద్వారా రూ.1.28 కోట్లు అందజేశామని, ఎంపి నిధుల కింద రూ.5 లక్షలతో అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలిపారు. జగనన్న లే అవుట్ల ద్వారా 49మంది, సొంత స్థలం కలిగిన వారికి 8మంది లబ్ధి చేకూరినట్లు వివరించారు. విద్యాభివృద్ధి కోసం జగనన్న 25మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశామన్నారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం, ఎన్ఆర్‌జిఎస్ ద్వారా మంజూరైన రూ.70లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, ఎంపిపి గంగవరపు లక్ష్మీదేవి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ సిద్దంరెడ్డి మోహన్ రెడ్డి, భీమవరం బూదవాడ సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, జిల్లా మైనారిటీ విభాగం సెక్రటరీ షేక్ మౌలాలి, జిల్లా రైతు విభాగం సెక్రటరీ గంగినేని రవీంద్రబాబు, సేవాదళ్ సెక్రటరీ నారాయణ స్వామి, సర్పంచులు సత్యం, గాలిబోయిన రామ్మోహన్, నడింపల్లి రావు, కృష్ణారెడ్డి, యువజన విభాగం జిల్లా సెక్రటరీ ప్రతాపరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న ఎఐటియుసి నాయకులు

ఒప్పందాలను జిఒ రూపంలో విడుదల చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ వర్కర్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలను జిఒ రూపంలో విడుదల చేయాలని మంగళవారం మున్సిపల్ వర్కర్స్ కార్మికుల యూనియన్ (ఎఐటియుసి) నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఫజలుల్లాఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఎఐటియుసి నాయకులు జంగం.నాగరాజు, హజరత్తయ్య, ఎం.చెంచయ్య, టి.నాగార్జున రావు, ఎన్.కిరణ్, వెంకటేశ్వర్లు, షేక్.కరిముల్లా, రఫీ తదితరులున్నారు.

సమస్యను వింటున్న ఆర్‌డిఒ శీనానాయక్

సాగునీరు విడుదల చేయాలి

- ఆర్‌డిఒకు రైతు సంఘాల నాయకులు వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్

సోమశిల అధికారులు, కావలి ఎంఎల్ఎ, తదితర అధికారులు కావలి కాలువకు సాగునీరు ఇప్పుడు విడుదల చేసే పద్ధతులతో అయితే కావలి, బోగోలు, జలదంకి, మండలాల చివరి గ్రామాల చెరువుల కింద నిలువు మీద ఉన్న పైర్లు ఎండిపోతాయి కనుక సంఘం బ్యారేజీ దగ్గర 800 క్యూసెక్కులు కనీసం కావలి కాలువకు విడుదల చేయాలని రైతు సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆర్‌డిఒకు ఎపి రైతుసంఘం, వ్యకాసం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్నారు. కావలి కాలువ చివరి వరకు ఉన్న చెరువుల కింద నిలువ మీద ఉన్న పైర్లను తక్షణమే కాపాడాలన్నారు. రెవెన్యూ, సోమశిల, ఎలక్ట్రికల్, పోలీస్ అధికారుల సమన్వాయంతో కావలి కాలువ చివరి చెరువులకు నీరు అందించాలని, నిలువు మీద ఉన్న వరి పైరును కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే రైతుల ఆగ్రహానికి గురవుతారని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుసంఘం, వ్యకాసం నాయకులు టి.మాల్యాద్రి, రావి మాల్యాద్రి, వేముల సీతారామయ్య, గడ్డం మాల్యాద్రి, కె జాన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ షేక్ ఫజలుల్లా

ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను విజయీభవ పేరిట ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రారంభ కార్యక్రమాలలో భాగంగా 16వ తేదీన ఆత్మకూరు మున్సిపాలిటీలోని 23వ వార్డులో ప్రారంభించేందుకు ఏర్పాటు చేయనున్న కార్యక్రమాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజలుల్లా స్థానిక వార్డు కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడుతో కలిసి పరిశీలించారు. వార్డు పరిధిలో ప్రభుత్వం నిధులతో నిర్మించి 16వ తేదీ సాయంత్రం ప్రారంభించేందుకు సిద్ధం అయిన రోడ్లను, సైడు కాలువలను పరిశీలించారు. విజయీభవ కార్యక్రమం 23వ వార్డులో ఏ ప్రాంతం నుండి ప్రారంభించాలి.. ఎక్కడ మీటింగ్ ఏర్పాటు చేయాలి.. అనే విషయంపై వారు చర్చించారు. ఎంఎల్ఎ మేకపాటి.విక్రమ్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ ప్రసాద్, ఆర్ఐ ఖాసీంలు పాల్గొన్నారు.

అధ్యాపకురాలికి అవార్డు అందజేస్తున్న ప్రిన్సిపాల్

విఎస్‌యు అధ్యాపకురాలికి అవార్డు

ప్రజాశక్తి-కావలి : కావలిలోని విక్రమసింహపురి విశ్వవిద్యాలయ కళాశాల జంతుశాస్త్ర విభాగం అధ్యాపకురాలు డాక్టర్ మీసాల సుశీల 'నావల్ రీసెర్చ్ అకాడమీ' అందించే అవార్డు "బెస్ట్ వుమన్ సైన్టిస్ట్ 2023-24"కు ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసరావు ఈ అవార్డును డాక్టర్ సుశీలకు అందజేశారు. కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వి.శైలజ, డాక్టర్ పి.గోపిక్రిష్ణ పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-కావలి

ఫిబ్రవరి 28 సైన్స్ డే వారోత్సవాలలో భాగంగా మంగళవారం రెడ్‌క్రాస్ భవన్‌లో కావలి జనవిజ్ఞాన వేదిక 6,7 తరగతుల జూనియర్స్ విభాగానికి పౌరుల హక్కులు - విధులు - సమాజాభివృద్ధి అనే అంశంపై సామాజిక ప్రగతికి మూఢ విశ్వాసాలు అవరోధం అనే అంశంపై 8,9,10 తరగతుల సీనియర్ విభాగానికి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జూనియర్ విభాగ పోటీకి ఎం.వి.ఎన్. ప్రసాదరావు, రమేష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జెవివి ట్రెజరర్ టి.సుబ్బరామ శర్మ, జెవివి ఉపాధ్యక్షురాలు సి.శారద సీనియర్ విభాగానికి న్యాసిస్ నిర్ణేతలుగా బాధ్యత నిర్వహించారు. 16 పాఠశాలల నుండి రెండు విభాగాల్లో 70 మంది విద్యార్థులు పోటీలో పాల్గొని విజయవంతం చేశారు. పోటీలకు ముందు జెవివి జిల్లా బాధ్యులు జానకిరామ్, కార్యదర్శి హరనాథ్

మాట్లాడుతున్న విద్యార్థిని

పిల్లలకు శాస్త్రీయ దృక్పథంపై సందేశమిచ్చారు. విజేతల జాబితాను పాఠశాలలకు పంపిస్తామని అన్ని పోటీల విజేతలకు 28వ తేదీ సైన్స్ దినోత్సవ సభలో బహుమతులు ఇస్తామని ఉపాధ్యక్షురాలు సి.శారద తెలిపారు. బుధవారం జరిగే చిత్రలేఖన పోటీకి విద్యార్థులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో కె.కల్లయ్య, జాన్, ఇతర జెవివి సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రాష్ట్రస్థాయి సైన్స్ కళాజాతా

ప్రజాశక్తి-కావలి

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 5వ తేదీన శ్రీకాకుళంలో బయల్దేరిన సైన్స్ కళాజాతా మంగళవారం కావలికి చేరుకొని, కళాకారులు ప్రదర్శించిన సైన్స్ నృత్య రూపకాలు, నాటికలు, మ్యాజిక్, గీతాలాపనలు చూపరులను విశేషంగా ఆకట్టుకుని, అలరించాయి. కావలి, బాపూజీ నగర్‌లోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంకు చేరుకొని గొప్ప సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై, మూఢ నమ్మకాలతో మాయమాటలతో జనాన్ని మోసం చేసే దొంగ బాబాలు చేసే పనులు, మంత్ర తంత్రాలను నమ్మక శాస్త్రీయ దృక్పథం పెంచేందుకనేందుకు ఈ కళాజాతా ఎంతో ఉపయోగకరం అని జెవివి కావలి పట్టణ శాఖ గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.రవికుమార్, కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి పి.జానకిరామ్ పేర్కొన్నారు. ఈ

గీతాలాపన చేస్తున్న కళాకారులు

కళాజాతాను జెవివి రాష్ట్ర కార్యదర్శి మురళీధర్ నడిపించగా, కళాజాతా మేనేజర్ త్రిమూర్తులు ఇతర కళాకారులు నిర్వహించారు. నృత్యాలు , బృంద గానాలు, రూపకాలు, నాటికలు, మేజిక్ ప్రదర్శన విజయవంతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో విశ్వశాంతి కరస్పాండెంట్ దేవిరెడ్డి వెంకట రమణయ్య, జెవివి ఉపాధ్యక్షురాలు సి శారద, జి.కల్యాణి, కె.జాన్, కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, గాయకులు ఎస్.రమణయ్య పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు ఏకమైనా వైసిపిదే గెలుపు

ప్రజాశక్తి-కోవూరు

చిత్త శుద్ధితో ప్రజా సంక్షేమం అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతున్న వైసిపి ప్రభుత్వంను ఎవరు కూలదొయ్యడానికి ప్రయత్నం చేసిన అధికారం చేపట్టేది జగన్‌మోహన్ రెడ్డేనని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి స్పష్టత వ్యక్తం చేశారు. మంగళవారం కోవూరులోని పి వి ఆర్ కళ్యాణ్ మండపంలో జరిగిన కోవూరు మండలం స్థాయిలో ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సర్కార్ చేపట్టి 4యేళ్ల 9నెలలు వ్యవధిలో అనేక సంక్షేమం అభివృద్ధి అవినీతికి ఆస్కారం లేకుండా జరిగిందన్నారు. ఓట్లు అడిగే ధైర్యం వైసిపి నాయకులకు ఉందన్నారు. కనీవిని ఎరుగని రీతిలో ఎనలేని సంక్షేమ ఫలాలు నేరుగా వారి వారు ఖాతాలోనే జమ చెయ్యడంపై ప్రజలు ఆకర్షితులు అయ్యారన్నారు. టిడిపికి రాష్ట్ర స్థాయిలో క్షేత్ర స్థాయినుండి బలమైన కేడర్ లేదన్నారు. జగన్‌మోహన్ రెడ్డి కరోనా సమయంలో కూడా ఏ పథకాన్ని ఆపకుండానే మరోవైపు ఆర్థిక మాంద్యం తట్టుకొని ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం అని అన్నారు. ఒక కుటుంబ సభ్యులుగానే ఉండి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

తనను ఎంపిని అత్యతిక మెజారిటీని ఎన్నికల్లో ఇస్తారని తనకు నాయకులపై నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డిఎబి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ రామ్‌రెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ఎంపిపి శివుని నరసింహారెడ్డి, మండల కన్వీనర్ నలబోలు సుబ్బారెడ్డి, డిఎల్‌డిఎ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్ రెడ్డి, జెడ్‌పిటిసి కవగిరి శ్రీలత, ఎంపిపి తుమ్మలపెంట పార్వతి, సచివాలయంలో కన్వీనర్ కవరిగిరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గాజుల తాజుద్దీన్

తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు పెంచాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

బడ్జెట్‌లో మెట్టప్రాంతం తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు పెంచాలని జిల్లా జెడ్‌పి కోఆప్టెడ్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళవారం నెల్లూరు జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ అధ్యక్షత జరిగిన 2024-25 బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న జెడ్‌పి సభ్యులు కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. మిగులు బడ్జెట్ ప్రతిపాదించిన జెడ్‌పి చైర్మన్‌కు అభినందనలు తెలుపుతూ ఉదయగిరి లాంటి మెట్ట ప్రాంతానికి సాగునీరు కాకపోయినా, కనీసం తాగునీటి అవసరాలకు తాత్కాలికంగా అత్యవసరంగా నీటి ఎద్దడి నివారణకు బడ్జెట్‌లో కేటాయించిన 12శాతం 62,42,127 కేటాయింపులు సరిపోవని, నిధులు పెంచి తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత ప్రాతిపదికన మంచినీటి సరఫరా ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ప్రాజెక్టు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మైనారిటీ వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కనీసం ప్రస్థావన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం 3శాతం కేటాయింపులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గంలో వికలాంగులకు ట్రై సైకిళ్లు, ట్రై స్కూటీలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని సంబంధించిన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

దుర్గంపల్లి పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని దుర్గంపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అభ్యాసన పఠనా సామర్థ్యాలు నైపుణ్యాలను పరిశీలించి విద్యార్థులు స్థాయిని కంటే మిన్నగా ఉన్నాయని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పరిసరాలను అన్వాయిస్తూ కృత్యాధార బోధన చేయడం ఫజిల్స్ ద్వారా గణితాన్ని బోధించడంతో విద్యార్థులలో సృజనాత్మకత విలువల స్థాయి నైపుణ్యాలు మెరుగుపడతాయని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తూ విద్యార్థులను రుచిని ఎలాగా ఉందని ప్రశ్నించారు. వారు ఆనందం వ్యక్తం చేయగా మధ్యాహ్న భోజన నిర్వహణను అభినందించారు. మెనూ ప్రకారం ప్రతిరోజు రుచితో కూడిన భోజనాన్ని తయారు చేయాలన్నారు. మొదటిగా పాఠశాలలోని అన్ని

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ -1 షేక్ మస్తాన్‌వలీ

రికార్డులను తనిఖీ చేసి పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాఫర్ అహ్మద్, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా..

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు మండలం జిల్లా సరిహద్దు ప్రాంతంలో మంగళవారం కారుపైకి ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపు తప్పి కారుబోల్తా పడింది. ప్రమాదంలో కారులో ఉన్నవారు సురక్షితంగా బయట పడడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ఎస్ఐ విశ్వనాథ రెడ్డి సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.

15న కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-కావలి

ఉమ్మడి నెల్లూరు జిల్లా సబ్ జూనియర్ బాల, బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు 15వ తేదీ సాయంత్రం కావలి మినిస్టేడియంలో జరుగనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్, అధ్యక్షులు గద్దె వెంకటేశ్వర్లు, కార్యదర్శి వాయిల శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రామిశెట్టి కృష్ణమూర్తి ప్రకటనలో తెలిపారు. ఎంపికకు హాజరయ్యే వారు 2008, మార్చి 18వ తేదీకల్లా జన్మించి ఉండాలన్నారు. బాలురు, బాలికలు 55 కేజీల బరువు ఉండాలన్నారు. ఎంపికకు వచ్చేవారు తమ వెంట వారి ఒరిజినల్ ఆధార్ కార్డు తెచ్చుకోవాలని కోరారు. ఎంపికైన జట్టు 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 9440503548, 9298950860 నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

Before The Principal Motor Accidents Claims Tribunal : Nellore
I.A.No. 170 / 2024
M.V.O.P.No. 231 / 2018

1. Perumal Valliyamma and 2 others - Petitioners / Claimants
Versus
1. **Bandi Sumanth**
2. M/s. Komitla Sarvices, Represented by **K.Sathyanarayan Reddy,** Nellore City.
3. **United India Insurance Company Ltd.,** represented by its Divisional Manager, Brundavanam, Nellore City. - Respondents / Respondents
4. **Shaik Masthan** - Proposed party / Proposed R.4

Notice to 4th Respondent

Shaik Masthan, S/o **Hussain Saheb,** Residing at Sramika Nagar, Kothuru, Nellore Rural, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనర్స్ / క్లయిమెంట్స్, మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీ (4వ రెస్పాండెంట్)గా చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే16-02-2024 ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్‌కె.అన్వర్ బాషా, బి.కాం., ఎల్.ఎల్.బి., పిటిషనర్స్ / క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రచారం నిర్వహిస్తున్న జనసేన నాయకులు

సిఎం జగన్‌ది అరాచకపాలన

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:
ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలన చేస్తున్నారని జనసేన నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం 39,40 డివిజన్‌ల పరిధిలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్, మూలాపేట, తదితర ప్రాంతాల్లో ఆయన జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో కలిసి నిర్వహించారు. జనసేన క్లస్టర్ ఇన్‌ఛార్జి రాము, 39వ డివిజన్ ఇన్‌ఛార్జి నితీష్‌కుమార్ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికీ జనసేన ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పుట్టినప్పటి నుంచి చూస్తూనే ఉన్నామని, మూలాపేట ప్రాంతంలో ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. రాష్ట్రంలో రాజధాని లేకుండా అరాచకపాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని విమర్శించారు. డివిజన్‌లలో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు తమకు పలు సమస్యలను చెప్పారని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ సమస్యల న్నింటిని పరిష్కారం చూపుతామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి కాంతర్ నగర నాయకులు అజయ్ బాబు , ప్రతాప్, షకీర్, భీమయ్య, అమీర్ జాన్, కార్తీక్, వెంకటరమణ, శేషయ్య , నాగరాజు పాల్గొన్నారు.



వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
మండలంలోని కోవెరపాలెం గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. టీడీపీ మండల కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు సహోదరులు ముత్యాలు సుధాకర్, చిట్టీబాబులు తమ అనుచరులతో కలసి వైసీపీలో చేరారు. మంగళవారం వ్యవసాయ శా ఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోవెరపాలెం గ్రామంలో పలు అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు, సర్పంచ్ తలమంచి సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ముత్యా లు సోదరులు, వారి అనుచరులు 30 కుటుంబాలు టీడీపీకి గుడ్ బై కొట్టి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మరో రెండు నెలల్లో రానున్న ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నాయకులు శ్రీనివాసులు సోదరులు వైసీపీలో చేరడం గమనార్హం. కరుడుగట్టిన టీడీపీ నాయకులు సుధాకర్, చిట్టిబాబు వైసీపీలో చేర్పించే విషయంలో సురేంద్ర బాబు గ్రాండ్ సక్సస్ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తమనెంతగానో ఆ కట్టుకున్నాయన్నారు. ప్రత్యేకించి పొలాలకు దారి సౌకర్యం కల్పించడంలో సురేంద్ర బాబు చేసిన కషి అమోఘం అన్నా రు. బాట విషయంలో చొరవ చూపిన మంత్రి గోవర్ధన్ రెడ్డికీ వారు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

ఆర్.వి.కండ్రిగలో పొలంబడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
మండలంలోని వరిగొండ పంచాయతీ రావూరువారి కండ్రిగ గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ పొలంబడి కార్యక్రమంలో ఇందుకూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ. రాజకుమార్, ఆత్మ పీడీ దొరసాని, డీపీడీ శివనారాయణ, డిఆర్‌సి ఏఓ వాసు, ఏఆర్ఎస్ శాస్త్రవేత్త విజయ్ కుమార్ నాయక్, తదితరులు రైతులకు పొలంబడి కార్యక్రమంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా రైతు పూసల మల్లికార్జున పొలంలో పొలంబడి నిర్వహించారు. పొలంబడిలో ఏఇఎస్‌పి కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. వివిధ రకాల నేలలో నీటి యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సుమంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివద్ధి పరుగులు పెడుతోం దని వ్యవసాయ శాఖ మం త్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నా రు. ఆదివారం తోటపల్లిగూ డూరు మండలం పాపిరెడ్డిపా లెం, కోవెరపాలెం, చిన్నచెరుకూరు పంచా యతీల్లో మంత్రి కాకాణి పలు అభివద్ధి పనుల కు ప్రా రంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలకుల హయాంలో దోచుకోవడం, దండుకోవడం, తినుకోవడం మినహా రాష్ట్ర అభివద్ధి, ప్రజల సంక్షేమాన్ని గురించి పట్టిం చుకోలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో కుంటుపడిన రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గాడిలో పెట్టారన్నారు. విద్య, వైద్యం, వ్యవ సాయానికి పెద్ద పీట వేస్తూ రాష్ట్ర అభివద్ధి, ప్రజల సంక్షేమ మే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ నేపథ్యం లో టీడీపీ ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకొన్నా రాష్ట్ర ప్రజల అండఉన్నంత వరకు జగన్మో హన్ రెడ్డిని ఎవరూ ఏమీ చే యలేరని దీమా వ్యక్తం చేశారు. అభివద్ధి పనుల ప్రారంభోత్సవాల కోసం వచ్చి న మంత్రి కాకాణికీ వైసీపీ నా యకులు తలమంచి సురేంద్ర బాబు, కదురు వెంకట సుబ్బ య్య, ఈశ్వరయ్యల ఆధ్వర్యం లో భారీ గజమాలతో, బైక్ ర్యాలీతో ప్రజలు ఘన స్వాగ తం పలికారు.కార్యక్రమంలో చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, ఎంపిపి స్వర్ణలత,కార్యకర్తలు, వివిధ శాఖల అధి కారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

విగ్రహానికి పూలమాలేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
అంటరానితనాన్ని రూపుమాపి.. ఆర్థిక అసమానతలు తొలగించేందుకు.. దేశానికి దశ దిశ చేసి ముందుచూపు కలిగి.. డాక్టర్ అంబేద్కర్ అందరివాడుగా నిలిచారని టిడిపి నాయకులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సజ్జాపురం గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సొంతనిధులతో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ సష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్యతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పరిస్థితులకు అనుగుణంగా ఆ రోజుల్లోనే ముందుచూపుతో రాజ్యాంగం రచించారన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి, నేటి దుర్మార్గ పాలనలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగమే అందరిని క్షేమంగా ఉంచిందన్నారు. అనంతరం జెన్ని రమణయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని సజ్జాపురం గ్రామంలో నిర్మించుకోవడం చాలా సంతోషమన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడుస్తుంటే ఆంధ్ర రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, పార్లమెంటరీ టిడిపి మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


మంత్రి కాకాణికి ఆలయ మర్యాదలు చేస్తున్న దృశ్యం

కామాక్షితాయిని దర్శించుకున్న కాకాణి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సతీసమేతంగా మంగళవారం మంగళవారం అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి గిరికృష్ణ, పాలక మండలి సభ్యులు అతిథులను ఆలయ మర్యాదలతో స్వాగతించారు.శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మల్లికార్జున స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. తదుపరి అతిథులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.

ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం రకరకాల పథకాలను ప్రవేశపెడుతుందని వాటిపై అవగాహన పెంచుకొని లబ్ధి పొంది ఆర్థికంగా ఎదగాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పేర్కొన్నారు. వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని మూడు జెండాల సెంటర్, గుడిపల్లి పాడు సెంటర్ లలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, మెడికల్ క్యాంపులు, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎం స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులోని రుణ సదుపాయాలు , తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బందాల ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రామ్మోహన్, హరికష్ణ, రవిశంకర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, ప్రభాకర్, నగర పాలక సంస్థ ఉద్యాన శాఖ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి.జ్ఞ చేయిస్తున్న డిప్యూటీ కమిషనర్

మంత్రికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్
ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ నూతన డైరెక్టర్‌గా నియమితులైన నెల్లూరు రూరల్ నియోజక వర్గంకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్ నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డితో కలసి మంత్రి కాకానికి గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎంఎస్ఎంఇ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, సిహెచ్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌ను ఆదరించాలి

ప్రజాశక్తి-సీతారామపురం
కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రస్తుతం అందుతున్న ప్రభుత్వ పథకాల లబ్ధి యథావిధిగా కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అందరూ ఆదరించాలని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అయ్యవారిపల్లి, సింగారెడ్డి పల్లి గ్రామాల్లో మేకపాటి విజయ సంకల్ప యాత్రను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందుతున్న ప్రతి సంక్షేమ పథకం కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉండాలని ప్రతిఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలన్నారు. ఎంఎల్ఏగా తనను గెలిపిస్తే నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి గతంలో చేసిన అభివృద్ధి కంటే మరింత అభివృద్ధిని చేస్తానన్నారు. మేకపాటి హయాంలోనే ఉదయగిరి నియోజకవర్గంలో విద్యా వైద్యం సంక్షేమం అభివృద్ధి జరిగిందని సొంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. మేకపాటి కుటుంబం ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలలో ఉన్నామని, కాబట్టి రాబోయే ఎన్నికలలో ఉదయగిరి ఎంఎల్ఏగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపిలు కల్లూరు జనార్ధన్ రెడ్డి, అబ్రహం పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-దగదర్తి
ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని అందుకే తాము ప్రజలతో మమేకమవుతున్నామని కావలి రూరల్ సిఐ నాగభూషణం అన్నారు. మంగళవారం దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామంలో ప్రజలతో మమేక మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామాలలో ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని విభేదాలను విడనాడి గ్రామాలు అభివృద్ధి బాట పట్టేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామాలలో మద్యం అమ్మకాలు జరిపిన అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న తమకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం తరలింపు

ప్రజాశక్తి - నెల్లూరు
తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి, అధిక ధరలకు విక్రయించే ఏడుగురు వ్యక్తులను దర్గామిట్ట పోలీసులు అరెస్టు చేశారు. మంగళ వారం దర్గామిట్ట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా గన్నవరం డిఎస్పి డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిని కట్టడి చేయాలన్న ఆలోచనతో ఎస్పీ డాక్టర్ కె తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నగరంలో వాహనాలు విస్తతస్థాయిలో తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో బారాషాహీ దర్గా సమీపంలో ఆటో , స్కూటీ వాహనాల్లో తరలిస్తున్న 337 మద్యం బాటిల్ గుర్తించి సీజ్ చేశామన్నారు. మూలాపేటకు చెందిన కపిలేటి కష్ణ కమార్, నూక ధర్మారావు, పొడి మేకల వెంకటరమణ, భూపాలం రమేష్, గుమ్మడి ప్రియ నందిని, కుంచాల శ్రీనివాసులు, మొగులూరు వంశీకష్ణలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

పోటీ పరీక్ష ఏదైనా నారాయణదే అగ్రస్థానం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
పోటీ పరీక్షలు ఏవైనా నారాయణ విద్యాసంస్థలదే అగ్రస్థానం అని మరోసారి నిరూపితమైందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ షరణి నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం ఎన్‌టిఎ విడుదల చేసిన జె.ఇ.ఇ (మెయిన్)- 2024 పరీక్షా ఫలితాలలో నారాయణ ఐఐటీ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో 8 మంది విద్యార్థులు 100 పర్సెంటైల్స్ సాధించారని తెలిపారు. నారాయణ విద్యాసంస్థలకు ఇంకెవరు లేరు సాటి అనేవిధంగా ఫలితాలు రాబట్టారు. దీంతో నారాయణ విద్యార్థులు, అధ్యాపకులు సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ షరణి నారాయణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. అత్యుత్తమ బోధనతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నారాయణ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యాబోధన విద్యార్థుల ట్యాలెంట్‌కు అనుగుణంగా చెబుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో జేఈఈ మెయిన్ లో విడుదలైన ఫలితాల్లో 300 లకు 300 మార్కులు ఏకంగా ఆరు మంది విద్యార్థులు సాధించారన్నారు. జాతీయస్థాయిలో పలు బ్రాంచ్‌ల నుంచి సాయితేజ (హైటెక్‌సిటీ, హైదరాబాద్), షేక్ సూరజ్ (నెల్లూరు), ఆర్ఎన్ ప్రకాష్ (ముంబాయి), రోహన్‌సాయి (ఎస్ఆర్ నగర్, హైదరాబాద్), హెచ్.విభిత్ (హైటెక్స్, హైదరాబాద్), ఎం.అనూప్ (హైటెక్స్, హైదరాబాద్), అమోగ్ అగర్వాల్ (బెంగుళూరు), దినేష్‌రెడ్డి (హైటెక్స్, హైదరాబాద్) 8 మంది విద్యార్థులు 300 లకు 300 మార్కులు సాధించారని తెలిపారు. జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఓవరాల్‌గా 11 లక్షల మంది పైగా రాయగా, అందులో ఇండియా మొత్తం మీద 23 మంది విద్యార్థులు 100 శాతం మార్కులు అంటే 300 మార్కులు సాధించారని చెప్పారు. దానిలో నారాయణ ఐఐటీ అకాడమీ నుంచి ఎనిమిది మంది విద్యార్థులు సత్తా చాటడం అభినందనీయమని కొనియాడారు. సిక్స్ గ్రేడ్ నుంచే నారాయణ విద్యాసంస్థల్లో ఒలంపియాడ్, ఐఐటీ, నీట్ ట్రైనింగ్స్ ఇస్తున్నట్లు చెప్పారు. ఫైనల్‌గా 11, 12 గ్రేడ్‌కి వచ్చేసరికి పోటీ పరీక్ష ఏదైనా తమ విద్యార్థులకే ఉత్తమ ఫలితాలు వస్తాయని సంతోషం వ్యక్తం చేశారు.300 లకు 300 మార్కులు 8 మంది విద్యార్థులు సాధించగా, వారితో పాటు 90 శాతం లోపు పర్సెంటైల్స్ సాధించిన వారు వందల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 2024 2025 విద్యాసంవత్సరం ఆరంభంలో ఇంతటి ఘనవిజయం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. అనంతరం ఉత్తమ పర్సెంటైల్స్ సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు
"ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సేవలు అందిస్తోంది. మంగళవారం దాతల సహాయంతో పేదల కోసం కందుకూరులో నిస్సహాయులైన వృద్ధులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందజేశారు. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ మాట్లాడారు. ప్రెసిడెంట్ సాజిద్,ట్రెజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ మరియు షంషఉద్దీన్ పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

24న పుస్తకావిష్కరణ సభ

ప్రజాశక్తి-కందుకూరు
కందుకూరు ప్రాంత చారిత్రక రాజకీయ సాంస్కృతిక తాత్విక ఆధ్యాత్మిక వైభవాన్ని వివరిస్తూ కిషోర్ రచించిన పాలపిట్ట దీర్ఘ కావ్యం ప్రజల మన్ననలు పొందాలి అని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో పాలపిట్ట పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడారు. పుర ప్రముఖులు కోడూరి.వసంతరావు, సూరం వేణు గోపాల్ రెడ్డి, రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ యం.వి.రమణ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు కొత్తూరి హరి కోటేశ్వరరావు,దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపాసకులు గాండ్లహరిప్రసాద్ , ఎఐడీ మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, సీనియర్ అసిస్టెంట్ చంద్రా, రచయిత ముప్పవరపు కిషోర్ పాల్గొన్నారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు మాట్లాడారు.

రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు: రానున్న ఎన్నికల్లో బిసిలకు ఏ పార్టీ ఎక్కువ అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తుందో ఆ పార్టీకే బిసి సంఘాలన్నీ ఐక్యంగా వారి విజయానికి కృషి చేస్తాయని బిసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బిసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నగరంలోని శ్రీ రామచంద్ర కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, బిసి సంఘాలు నేతలు హాజరయ్యారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, టిడిపి, వైసిపి, సిపిఐ పార్టీల ప్రతినిధులు, వివిధ బిసి సంఘాల నాయకులు, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, నాయకులు బొమ్మి సురేంద్ర ఉన్నారు.

31వ డివిజన్లో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్
31వ డివిజన్ టైలర్స్ కాలనీలోని ఐదో వీధిలో సిసి రోడ్ పనులను ఆ ప్రాంత ఇన్‌ఛార్జ్ చెన్నారెడ్డి నవీన్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యక్ర మంలో జిల్లా ముస్లిం మైనార్టీ కార్యదర్శి సయ్యద్ నాయబ్ రసూల్, స్థానిక నాయకులు, ఖాదర్ మస్తాన్, చిరంజీవి, కామాక్షమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం: మండల కేంద్రంలోని స్థానిక నిమ్మతోపు సెంటర్ ఎస్‌సి కాలనీలో ఉన్న మాతమ్మ ఆలయం వద్ద శ్రీ రమాదేవి సమేత సత్యనారాయణ స్వామి వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. మాఘమాసం సందర్భంగా అర్చకులు స్వామి అమ్మవారిని పరిమళ పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. కాలనీలోని దంపతులు పాల్గొని భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ పూజలు చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్ఓ

జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-దగదర్తి
ప్రభుత్వం గ్రామాల్లోని మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని తడికలూరు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్ఓ పెంచలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడికలూరు చౌడపుత్తేడు పోచగుంటపాలెం గ్రామాలకు చెందిన మొత్తం 520 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు, అంతేగాక నెల్లూరు నుంచి గర్భకోశ వ్యాధి నిపుణులు కూడా పాల్గొన్నారని తెలిపారు. వీటిలో 55మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. వీరిలో కొంతమందికి అద్దాలు అవసరమన్నారు. కార్యక్రమానికి దగదర్తి, తురుమెళ్లకు చెందిన వైద్య అధికారులు అహల్య, అలేఖ్య, సూపరింటెండెంట్లు తడకులూరు సర్పంచ్ గిరినాయుడు, ఎఎన్ఎంలు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

ఉపాధి హామీ ప్రజావేదిక

ప్రజాశక్తి-వరికుంటపాడు
వరికుంటపాడు మండలంలో 2022 -23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పథకంలో ఏడు కోట్లు, వివిధ శాఖల్లో కోటి డెబ్బై వేలు పనులు జరిగాయి. ఈ పనులకు సంబంధించి వారం రోజుల పాటు మాండలంలో ఆడిట్ బృందం సభ్యులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రొసీడింగ్ అధికారి జిల్లా డ్వామా పిడి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆడిట్ అధికారులు ప్రజావేదిక నిర్వహించారు. ఈ ప్రజావేదికలో జరిగిన పనుల్లో రూ.47వేలు అవకతవకలు జరిగినట్లు ఆడిట్ బృందం వెల్లడించారు. అవకతవకలు పాల్పడిన సిబ్బందిని రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో ఎ.పి.డి. గాయత్రీ దేవి, క్వాలిటీ కంట్రోల్ డి.ఇ. వేణు గోపాల్, అంబుడ్స్‌మెన్ వేణు గోపాల్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీదేవి, ఎ.పి.ఓ. అజాం ఖాన్, ఎస్.ఆర్.పి. బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి

'ఒక్కడే ఒంటరిగా'

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
ఆత్మీయంగా పలకరిస్తూ.. యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ... నిత్యం ప్రజల్లో తిరుగుతూ.. వారిలో ఒక్కరిగా నిలుస్తూ.. ప్రజా సేవ కుడిగా మీ ముందుకు వస్తున్నానని.. ఆశీర్వదించి గెలిపించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఒక్కడే ఒంటరిగా కార్యక్రమంలో భాగంగా వందన ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మిమ్మల్ని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని సమావేశంలో అందరూ ముక్తకంఠంతో పలికారు.సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరీ దగ్గరకు వెళ్లి తాను తెలుగుదేశం పార్టీ నుంచి పోటీచేస్తున్నానని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు
రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంపుదల చేస్తానని సమ్మె చేస్తున్న సందర్భంగా హామీ ఇవ్వడంతో సమ్మె విరమింప చేశారని, ఇప్పటివరకు జీతాల పెంపుదల కు సంబంధించిన జిఒను విడుదల చేయకపోవడం దారుణమని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు నిరసనగా మంగళవారం ధర్నా చేపట్టారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు,ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై. ఆనంద మోహన్ మాట్లాడారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు మనకు పత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికులు పులి నాగేశ్వరరావు, మహేంద్ర, కత్తి మహేష్, శేషమ్మ వెంకటలక్ష్మి విజయ్ తదితరులు పాల్గొన్నారు.